ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

ఆదివారం 5, అక్టోబర్ 2025




## జోడేఘాట్‌ను సందర్శించిన ఏఎస్పీ



కెరమెరి, అక్టోబర్ 04, ప్రభాతవార్త

మండలంలోని జోడేఘాట్ లో ఈనెల 7న నిర్వహించ తలపెట్టిన ఆదివాసుల ఆరోధ్య దైవం కొమురం భీం వర్ధంతి కార్యక్రమంలో ఇలాంటి ఆలోచనయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు మధ్య కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా శనివారం రోజున ఆసిఫాబాద్ ఏఎస్పి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. వాహనాల పార్కింగ్‌తో పాటు పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు ఆయన వెంట తాసిల్దార్ సంతోష్ కుమార్, సిఐ సత్యనారాయణ, ఎస్సై మధుకర్ ఉన్నారు.

### కొమురం భీమ్ వర్ధంతి వేడుకలకు

## ఏర్పాట్లు పూర్తి చేయాలి

**✳ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

ఆసిఫాబాద్, అక్టోబర్ 4, ప్రభాతవార్త

ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్న కొమురం భీమ్ వర్ధంతి కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో కొమురం భీమ్ వర్ధంతి కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొమురం భీమ్ వర్ధంతి వేడుకలలో మౌలిక వసతులు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. వర్ధంతి వేడుకలకు వచ్చే ప్రజల కొరకు ఆర్టిసీ అధికారులు బస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. వర్ధంతి కార్యక్రమంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, కార్యక్రమానికి వచ్చే ప్రజలకు భోజన వసతి కల్పించాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని, అవసరమైన మిగతా 2లో..



### ప్రజలు ఇబ్బంది పడుతున్నారు...

## అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**★ గిరిజన గ్రామాలను సందర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**





కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలంలోని గిరిజన గ్రామాల రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని గిరిజన గ్రామాలైన లైన్‌గూడ, మారేపల్లి, తదితర గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలో దాదాపు పది గిరిజన గ్రామాల్లో కనీసం రోడ్డు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కనీస రోడ్డు సౌకర్యం లేని గిరిజన గ్రామాల్లో శాశ్వత ప్రాతిపదికన రోడ్లు నిర్మించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఛీఫ్ సెక్రటరి రామకృష్ణారావు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావడానికి ఆయా గ్రామాల ప్రజలకు వాంకిడి, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం నుంచి కాగజ్‌నగర్ పట్టణానికి రావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రూ. 15 కోట్ల నిధులు మంజూరు చేయించి పనులు జరిపించాలని ఆయన కోరారు. అంతకు ముందు గ్రామానికి వచ్చిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికి పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు కొంగ సత్యనారాయణ, తన్నీరు పోచం, బండి వాసు, కాసిపాక రాజు, గ్రామస్థులు సుర్పం రాంచందర్, అనీష్ తదితరులు ఉన్నారు.

### అక్రమంగా తరలిస్తున్న

## రేషన్ బియ్యం పట్టివేత

- ✶ ఇద్దరిని అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు
- ✶ జిల్లా ఎస్పి కాంతిలాల్ పాటిల్



కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త

ప్రభుత్వ రాయితీ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరిని జిల్లా పోలీస్ టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకుని కాగజ్‌నగర్ మండలం ఈస్గాం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటన ఈస్గాం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. టాస్క్‌ఫోర్స్ సీఐ రాణాప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం.. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం ఈస్గాం పరిధిలోని మిగతా 2లో..

### స్ట్రాంగ్ రూమ్, 7 కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు

## పాఠశాలల పరిశీలన

**● వెంటనే పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ● కలెక్టర్ కుమార్ దీపక్**

బెల్లంపల్లి, అక్టోబర్ 04, ప్రభాతవార్త

త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణ కొరకు బెల్లంపల్లి పట్టణంలో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు కొరకు సీవోఈ, జిల్లా ప్రజా పరిషత్ బజార్ ఏరియా పాఠశాలలను జిల్లా కలెక్టర్ కుమార్ కుమార్ దీపక్ మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్‌తో కలసి శనివారం రోజున పరి శీలించారు. ముందుగా వారు పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర సిఓఈ పాఠశాలను, ఆ తర్వాత బజార్ ఏరియా ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటుకు సిఓఈ పాఠశాల భద్రత పరంగా ఎంతో సౌకర్యం ఉంటుందని మిగతా 2లో..



## సహాయక కేంద్రం ఏర్పాటు

**☆ మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

నస్పూర్, అక్టోబర్ 04, ప్రభాతవార్త



2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో సహాయక కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ 2025 ఎన్నికల దృష్ట్యా నామినేషన్లు, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్ ఇతర ఎన్నికల సంబంధించి సమాచారం, ఫిర్యాదులు, ఇతర మిగతా 2లో..

# రాజకీయలకు హాట్‌స్పాట్‌గా పెంచికల్ పేట్‌ఎల్లూర్ ఎంపిటిసి స్థానం

**- ఎంపిపిపై అన్ని పార్టీల చూపు - పెంచికల్ పేట్‌ఎల్లూర్ ఎంపిటిసిగా గెలిచేవారే ఎంపిపి రేసులో ఫేవరెట్**

**- ఎంపిపి ఎస్సి మహిళ రిజర్వేషన్ తో కొత్త రాజకీయ సమీకరణాలు**

పెంచికల్‌పేట్,అక్టోబర్ 4, ప్రభాతవార్త

మండల పరిషత్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో స్థానిక సంస్థల రాజకీయ సమీకరణాలు వేడెక్కుతున్నాయి. ఈ సారి పెంచికల్ పేట్ మండల ప్రజాపరిషత్ అధ్యక్ష పదవి (ఎంపీపీ) ఎస్సి మహిళగా రిజర్వేషన్ కేటాయించడంతో అన్ని పార్టీల దృష్టి పెంచికల్ పేట్‌ఎల్లూర్ ఎంపిటిసి స్థానం మీదే కేంద్రీకృతమైంది. ఇప్పటివరకు మండల కేంద్రం పేరుగా మాత్రమే ప్రాధాన్యం కలిగి రాజకీయాభివృద్ధి వ్యవహారాలలో వెనుకబడిన పెంచికల్ పేట్ ఎల్లూర్ గ్రామాలు ఒక్కసారిగా అన్ని పార్టీలకు స్ట్రాటాజిక్ టార్గెట్ గా మారినాయి. మండలంలో మొత్తం 5 ఎంపిటిసి స్థానాలు ఉండగా 2బిసి, 1ఎస్టీ, 1జనరల్ కాగ పెంచికల్ పేట్‌ఎల్లూర్ ఎస్సి మహిళగా రిజర్వేషన్ కేటాయించారు. జనరల్ గా కేటాయించిన లోడ్పల్లికొండపల్లి స్థానంలో ఎస్సి సామజిక వర్గంలో బలమైన మహిళ నాయకులు, నాయకురాలు ఏ ఒక్క పార్టీలో లేకపోవడంతో అక్కడ మహిళలు పోటీ చేసే అవకాశం పెద్దగా



కనిపించడం లేదనే ఊహాగానలు వినిపిస్తున్నాయి. పెంచికల్ పేట్‌ఎల్లూర్ మండల కేంద్రంగా కేంద్రీకృతమై ఉండటం ఎస్సి సామజిక వర్గం జనాభా అన్ని స్థానాల్లోకెల్ల ఇక్కడ ఎక్కువగా ఉండటం, ఆర్థికంగా ఉండటం మహిళ రిజర్వేషన్ స్థానం కావడంతో ఈ స్థానం నుండి గెలిచే ఏ పార్టీ అభ్యర్థి అయినా ఎంపిపి రేసులో ఫేవరెట్ గా నిలిచే అవకాశలు ఎక్కువగా ఉన్నాయి. దాదాపుగా ఎంపిపి కుర్చీ ఖాయమని పోటీలో ఉండబోయే అభ్యర్థులు భావిస్తున్నారు. ఈ తరుణంలో అన్ని రాజకీయ పార్టీలను పెంచికల్ పేట్‌ఎల్లూర్ ఎంపిటిసి స్థానం వైపు మళ్ళిస్తుంది. ప్రతి పార్టీ బలమైన ఎస్సి మహిళ అభ్యర్థిని నిలబెట్టేందుకు వ్యూహాత్మాకంగా ఆలోచిస్తుంది. అభ్యర్థి ఎంపికలో స్థానిక ఆధిపత్యం, కుటుంబ ప్రతిష్ట, సామాజిక సమీకరణలే కాకుండా పార్టీ పెద్దలు ఇచ్చే టికెట్ కూడా కీలక పాత్ర పోషించునుంది. ప్రజలు మాత్రం తమ అభ్యర్థి ఎంపికలో అభివృద్ధి, పారదర్శకత, సేవ వంటి అంశాలను చూడాలని ఎంపిటిసి గ్రామపరిధిలోని రెండు గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## కొమురం భీమ్ వర్ధంతి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

*(మొదటిపేజీ తరువాయి)*

మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. రహదారి మరమ్మత్తులు చేపట్టాలని, పోలీసు శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమానికి బందోబస్తు కల్పించాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేసి కొమురం భీమ్ వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, ఇంజనీరింగ్ అధికారులు, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

*(మొదటిపేజీ తరువాయి)*

మోసం గ్రామం వద్ద శనివారం ఉదయం జిల్లా పోలీస్ టాస్క్ ఫోర్స్ బృందం అక్రమ రవాణాపై తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా ప్రభుత్వ రాయితీ పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఈస్గాంకు చెందిన సంజోత్ హల్దార్ , మోసం గ్రామానికి చెందిన గోరకల విజయ్‌లు అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తుండగా వీది వద్ద నుండి నుండి 2.5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం,ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వస్తువులు, నిందితులను ఈస్గాం పోలీస్ స్టేషన్‌కు అప్పగించామన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో వీరిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ మాట్లాడుతూ ప్రజలకు అందించే పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలించడం నేరమని ఇలాంటి చర్యలకు పాల్పడితే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అక్రమ రవాణా, సరఫరా, అక్రమ కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌లో ఎస్సై రాజు, సిబ్బంది మహమ్మద్, విజయ్, రమేష్ పాల్గొన్నారు.

## వేతనాలు విడుదల చేయకుంటే చాక్ డౌన్

ఆసిఫాబాద్, అక్టోబర్ 4, ప్రభాతవార్త

వేతనాలు విడుదల చేయకపోతే చాక్ డౌన్ నిర్వహిస్తామని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో విధులు నిర్వహిస్తున్న తాత్కాలికి ఉపాధ్యాయులు తెలిపారు. మూడు నెలల వేతనాలను విడుదల చేసే విధంగా చూడాలని కోరుతూ ఆసిఫాబాద్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో విధులు నిర్వహిస్తున్న తాత్కాలిక ఉపాధ్యాయులు శనివారం ప్రిన్సిపల్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రెగ్యులర్ ఉపాధ్యాయులకు సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ వేతనాలు మాత్రం కనీస అర్హతకు తగ్గట్టుగా లేవని, ఈ తక్కువ వేతనాలు కూడా మూడు నెలలుగా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఉన్నటువంటి ఆర్థిక వనరు కేవలం ఉపాధ్యాయ వృత్తి మాత్రమేనన్నారు. తాత్కాలిక ఉపాధ్యాయులందరికీ ఒకేలాంటి వేతనాలు అందించాలని, తమను తాత్కాలిక ఉపాధ్యాయులుగా కాకుండా ఒప్పంద ఉపాధ్యాయులుగా గుర్తించి 12 నెలల వేతనాలు అందించాలని తెలిపారు.





## వన్యప్రాణులకు హానికలిగిస్తే కఠిన చర్యలు

వేమనపల్లి, అక్టోబర్ 04, ప్రభాతవార్త

వేట పేరుతో వన్యప్రాణులకు హాని కలిగిస్తే వన్యప్రాణుల సంరక్షణ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నీల్వాయి ఎఫ్ఆర్ఓ మహ్మద్ హాఫిజోద్దీన్ అన్నారు. అటవీశాఖ అధికారులతో కలిసి నీల్వాయి, కొత్తగూడెం గ్రామాలలో వన్యప్రాణి వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ వేట పేరుతో వన్యప్రాణులను వేటాడి పట్టుబడితే జైలు శిక్ష అనుభవించవలసి వస్తుందని తెలిపారు. అటవీ సంరక్షణ చట్టాలు కఠినంగా ఉన్నాయని తెలిపారు. అడవిలోకి ఎవరు వేటకు వెళ్ళద్దని వన్యప్రాణులను హింసించొద్దని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు అడవులు ప్రముఖ పాత్ర వహిస్తాయని అడవులను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అటవీ ప్రాంత పరిసరాల ప్రజలు అటవీ జంతువులను విద్యుత్ తీగలతో వేటాడే ప్రయత్నాలను మానుకోవాలని సూచించారు. అటవీ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి ప్రమోద్ కుమార్,ఎఫ్ఎస్ఓలు స్వరూప,కె స్వామి, ఎఫ్ బిఓ లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సహాయక కేంద్రం ఏర్పాటు

*(మొదటిపేజీ తరువాయి)*

దరఖాస్తుల కొరకు హెల్ప్ లైన్ నం.08736 250501 ఏర్పాటు చేయడం జరిగిందని, 24న7 సహాయక కేంద్రం సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రవర్తన నియమావళి అమలులో ఉందని, నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి సహాయక కేంద్రం నంబర్‌లో సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సంబంధిత సమాచారం, ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు.

## 7వ తేదీన విద్యాసంస్థలకు సెలవు

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

ఆసిఫాబాద్, అక్టోబర్ 4, ప్రభాతవార్త

కొమురం భీం 85వ వర్ధంతిని పురస్కరించుకొని కొమురం భీం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు (పాఠశాలలు, కళాశాలలు) ఈ నెల 7న సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కెరమెరి మండలం జోడేఘాట్ ప్రాంతంలో కొమురం భీమ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో ఈ నెల 7వ తేదీన ప్రకటించిన సెలవుకు బదులుగా నవంబర్ 8వ తేదీ రెండవ శనివారం రోజున పని దినముగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# స్ట్రాంగ్ రూమ్, 7 కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు పాఠశాలల పరిశీలన

*(మొదటిపేజీ తరువాయి)*

పేర్కొన్నారు. బజార్ ఏరియా ఉన్నత పాఠశాల లో ఎన్నికల డ్‌డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కుడా ఏర్పాటు చేయాలని అధికారును ఆదేశించారు. అంతే కాకుండా బెల్లంపల్లి డివిజన్‌లోని బెల్లంపల్లి, తాండూర్, నెన్నెల, భీమిని, కాసిపేట, కన్నెపల్లి, మండలాలతో పాటు మంచిర్యాల డివిజన్‌లో గల మందమర్రి మండలానికి సంబంధించిన కౌంటింగ్ కేంద్రాన్ని కుడా బెల్లంపల్లిలోనే ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. ఇందుకు సంబంధించిన భద్రత ఏర్పాట్లను ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు తరగతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల ఏర్పాటుకు అధికారులు పాఠశాలల హెడ్మాస్టర్లు సహకరించాలని, స్ట్రాంగ్ రూమ్‌లను వెంటనే ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ విషయంపై ఎవరైనా అధికారులు లేదా సిబ్బంది నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని అవసరమైతే వారిపై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలోని లక్షెట్టిపేటలో జన్నారం, దండేపల్లి, హాజీపూర్, లక్సెట్టిపేట మండలాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అంతే కాకుండా చెన్నూర్, జైపూర్, వేమనపల్లి, కోటపల్లి మండలాల కౌంటింగ్ కంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లను ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంసంబంధించిన పనులు వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాల్లో స్ట్రాంగ్ రూములలో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట బెల్లంపల్లి ఏసిపి ఏ. రవికుమార్, బెల్లంపల్లి రూరల్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్లు హనూక్, శ్రీనివాస రావు, బెల్లంపల్లి ఎంపీడీవో ఎం మహేందర్, ఎంపీఓ శ్రీనివాస్, పాఠశాలల హెడ్ మాష్టర్లు ఆకిడి విజయసాగర్, జీ. రఘు బాబు, ఎస్సైలు రామకృష్ణ, రాకేష్ తదితరులు ఉన్నారు.

## కాక జయంతి వేడుకలు

జైపూర్, అక్టోబర్ 04, ప్రభాతవార్త



నేడు జైపూర్ మండల కేంద్రంలో గడ్డం వెంకట స్వామి (కాక) జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ వద్ద ఉన్న కాక విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం రవీంద్ర భారతిలో జరిగే జయంతి ఉత్సవాలకు మండలం లోని కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్ళనున్నారు.

# నిబంధనల ప్రకారం ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

ఆసిఫాబాద్, అక్టోబర్ 4,ప్రభాతవార్త

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వహించాలని, జిల్లాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల కళాశాలలో ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల కౌంటింగ్ కొరకు ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ గదులను ఎస్పి కాంతిలాల్ సుభాష్ పాటిల్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ నుండి ఎంపిటిసి, జెడ్పిటిసి స్థానాల ఎన్నికల ప్రక్రియ మొదలవుతుందని, ఈ ఎన్నికలను జిల్లాలో 2 విడతలుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు ఉన్నందున కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ గదులలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణను



ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాటు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, తహసిల్దార్ రియాజ్ అలీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, జిల్లా పరిషత్ కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

పెంచికల్‌పేట్,అక్టోబర్ 4, ప్రభాతవార్త

పెంచికల్ పేట్ మండలంలోని ఎల్లూర్ గ్రామానికి చెందిన దుర్గం అంకుబాయి ఇటీవల ఆక్సిడెంట్ ప్రమాదంలో చనిపోగా బాధిత కుటుంబాన్ని శనివారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ఎమ్మెల్సీ దండే విఠల్ ఆదేశాల మేరకు 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ అండగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమములో నాయకులు శ్రీనివాస్, ఇలియాస్, అతహబేగ్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు

**- కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధా శుక్లా**

కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త

2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు (ఎం పి టి సి, జెడ్ పి టి సి) నేపథ్యంలో ప్రతి సోమవారం కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరుగుతుందని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి ప్రజావాణి నిర్వహించు సమాచారాన్ని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని, అర్జీదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.



## స్ట్రాంగ్‌రూం, ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

కాగజ్‌నగర్, అక్టోబర్ 4, ప్రభాతవార్త

జడ్పిటీసీ, ఎంపిటిసి ఎన్నికల నేపథ్యంలో కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్‌రూంలను శనివారం కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధా శుక్లా, జడ్పి ముఖ్య కార్యనిర్వహణాధికారి లక్ష్మినారాయణ, కాగజ్‌నగర్ డీఎస్పి వాహిదుద్దీన్‌లు పరిశీలించారు. బ్యాలెట్ బాక్సులు భద్రపరిచేందుకు స్ట్రాంగ్‌రూం, ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని వారు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ఆయా కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వారి వెంట పట్టణ సీఐ , తహసీల్దార్ ఎం. మధుకర్, కాగజ్‌నగర్ ఎంపిడిఒ చంద్రే వాసుదేవ్‌తో పాటు పలువురు అధికారులు ఉన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

ఆసిఫాబాద్, అక్టోబర్ 04, ప్రభాతవార్త

సాధారణ పంచాయతీ ఎన్నికలు (ఎంపిటిసి, జెడ్పిటిసి) నేపథ్యంలో ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి ప్రజావాణి నిర్వహించు సమాచారాన్ని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని, అర్జీదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## సోయాబీన్ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయండి

సారంగాపూర్, అక్టోబర్ 04, ప్రభాతవార్త

మండల కేంద్రంలో సోయాబీన్ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి. మండలంలో వేలాది ఎకరాలలో పంట వేయడం జరిగింది సరియైన సమయం లోకొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరినారు. వర్షాలు తగ్గి రైతులలో ఆనందం, వర్షాలు నిరంతరంగా నెల రోజులపాటు కురవడంతో రైతులు తమ వేసుకున్నటువంటి పంటలు నష్టపోవడం జరిగింది వేసిన పంట ఏదైతే ఉందో అది చేతికి అందితే అదే భాగ్యమని ఆలోచనలో ఉండెను. ప్రస్తుతం వారం రోజుల నుంచి వర్షాలు లేకపోవడంతో విపరీతమైనటువంటి ఎండలు కొట్టడం ద్వారా రైతులు సోయా పంట కోయడం ప్రారంభించారు. ఎందుకంటే వర్షాలు పడినట్లు అయితే ఈ సోయా పంట కూడా చేనులోనే పంటలో మొలకలు వచ్చేవి అందుకు ఎండ కొట్టడం ద్వారా రైతులు ఆనందపడ్డారు. దానితో పంటను కోసి కల్లానికి తరలించుకుంటున్నారు. ప్రభుత్వమే మద్దతు ధర ఇచ్చి సోయలు కొనుగోలు చేయాలని రైతులు కోరుకుంటున్నారు. దళారులు పంటలు కొనడం ద్వారా మేము నష్టపోతున్నామని తెలిపినారు. ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చి ఆదుకోవాలని,పలువురు రైతులు కోరడం జరిగింది.



## 108,102 వాహనాల జిల్లా అధికారిగా బాధ్యతలు స్వీకరణ

ఆసిఫాబాద్, అక్టోబర్ 04, ప్రభాతవార్త



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా 108, 102 వాహనాల జిల్లా అధికారిగా మెరుగు నరేష్ యాదవ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శనివారం బాధ్యత స్వీకరించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీతారాంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ అధికారి భూపాల్‌పల్లి జిల్లా నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన కురుమ సతీష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీ అయ్యారు.

## అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

బోథ్, అక్టోబర్ 04, ప్రభాతవార్త

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు రూపం బతుకమ్మ సంబరాలు మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ నిమజ్జనం వేడుకలలో భాగంగా ఆడపడుచులందరూ ఒకే చోట చేరి భక్తి శ్రద్ధలతో తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి రంగురంగుల ముగ్గులు వేసి గౌరమ్మకు నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆడపడుచులు డీజే చప్పుళ్ళతో కోలాటాలు వేస్తూ ఆటపాటలతో నృత్యాలు చేశారు. అనంతరం వేడుకలలో భాగంగా బతుకమ్మలను నదిలో నిమజ్జనం చేశారు.



## ఐఎన్టీయూసీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

నస్పూర్, అక్టోబర్ 04, ప్రభాతవార్త

శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్.కె 7 గని పై పిట్ కార్యదర్శి గౌతు సత్యనారాయణ, పిట్ కమిటీ సమన్వయంతో శనివారం ఐఎన్టీయూసీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఐఎన్టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు, శ్రీరాంపూర్ బ్రాంచ్ ఇంచార్జ్ జెట్టి శంకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ, సభ్యత్వ నమోదులో ఆర్.కె 7 గని కార్మికులు పెద్ద సంఖ్యలో సభ్యత్వం పొందారని, యూనియన్ స్కానర్ ద్వారా సభ్యత్వ రుసుము చెల్లిస్తూ స్వచ్ఛందంగా సభ్యులుగా చేరినట్లు పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, లాభాల వాటా, దీపావళి పిఎల్ఆర్ బోనస్ అధికంగా పొందడంలో ప్రధాన పాత్ర వహించిన ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్‌కు కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు గరిగ స్వామి, తిరుపతి రాజు, ఏనుగు రవీందర్ రెడ్డి, పేరం రమేష్, అశోక్, వెంకటేశ్వర్లు, అన్ని పిట్ల కార్యదర్శులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు సత్కారం

**- ఉత్పత్తి పెంపుతో పాటు భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి - జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ**

**మందమర్రి, అక్టోబర్ 04, ప్రభాతవార్త**



మందమర్రి ఏరియా సింగరేణి కెకె ఓసీపీలో ఉత్పత్తి, మెయింటెనెన్స్ విభాగాలలో విశేష ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను సత్కరించిన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఉద్యోగులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ ఓబీ (ఒబి), బొగ్గుని డిపార్టుమెంటల్ యంత్రాల ద్వారా ఉద్యోగులు ఉత్పత్తి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉత్పత్తి పెంపుతోపాటు భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. మల్లయ్య, మేనేజర్ కె. రామరాజు, ప్రాజెక్ట్ ఇంజనీర్ వెంకట వంశీధర్, సిఎంఓఏఐ మందమర్రి ప్రెసిడెంట్ రమేష్, ఎఐటియుసి పిట్ సెక్రటరీ ఎం.కుమారస్వామి, ఇతర అధికారులు, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## మహాలక్ష్మి ఆలయాన్ని సందర్శించిన ఎంపీ

**బజార్‌హత్నూర్, అక్టోబర్ 04, ప్రభాతవార్త**

మండలంలోని నూతనంగా నిర్మించబోయే మహాలక్ష్మి ఆలయాన్ని ఎంపి గోడం నగేష్ సందర్శించారు. ఆలయ నిర్మాణ పనులు కమిటీ సభ్యులకు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట బిజెపి మండల కన్వీనర్ పోరెడ్డి శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ మేకల వెంకన్న, మండల నాయకులు నాఔెం రమణ, అల్కే గణేష్ సూది నంది నర్సయ్య, కొత్త శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోవు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపు

**బజార్‌హత్నూర్, అక్టోబర్ 04, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఆదిలాబాద్ అధ్యక్షుడు పతంగి బ్రహ్మానంద్ అత్యవసర మీటింగ్ ఏర్పాటు చేశారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు మండల నాయకులు, కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్, చట్ల ఉత్తం, శంకర్, సుకుదేవ్, ప్రకాష్, కేవల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# మందమర్రి సిఈఆర్ క్లబ్‌లో ఖాదీ మేళ ప్రారంభోత్సవం

**- ముఖ్య అతిథులుగా ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ హాజరు**

**మందమర్రి, అక్టోబర్ 04, ప్రభాతవార్త**

మందమర్రి సిఈఆర్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన వావిలాల ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్ఠాన్, ఖాది మేళ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ హాజరై ఖాదీ మేళాను ప్రారంభించారు. దీపావళి పండుగ సందర్భంగా ఈనెల 4వ తేదీ నుండి 11 వరకు సిఈర్ క్లబ్ మందమర్రిలో ఉదయం 9 గం ల నుండి రాత్రి 9 గం ల వరకు ఖాదీ మేళా నిర్వహించబడునని వారు తెలియజేశారు. సింగరేణి అనుమతితో సింగరేణి ఉద్యోగస్తులకు రూ,, 20 వేల వరకు ఖాదీ వస్త్రములు క్రెడిట్ ఇవ్వబడునని, ఇట్టి రకము 5 కిస్తులలో సాలరీ ద్వారా వసూలు చేయబడునని ఖాదీ మేళ నిర్వాహకులు తెలియజేశారు. ఈ ఖాది మేళాలో అన్ని రకముల ఖాదీ వస్త్రములు, టవల్స్, చెద్దర్లు, కలంకారి, బెడ్ షీట్లు, లుంగీలు, స్టార్ కార్పెట్స్, సమ్మర్ కూల్ మసలీన్ ఖాదీ, సిల్కు షర్టింగ్, టస్సర్, పాలిస్టర్ ఖాదీ మరియు గ్రామోద్యోగ వస్తువులు స్వచ్ఛమైన తేనే, కుటీర్ సోప్స్, అగరవత్తులు, జీవశక్తి టానిక్, స్టేవియా పౌడర్, సుగర్ తగ్గుటకు మొదలగునవి లభించునని అన్నారు. ఈ అవకాశము అందరు వినియోగించుకొని ఖాదీ వస్త్రములు విరివిగా కొనుగోలు చేసి వేలాది నిరుపేద చేతి వృత్తి కుటుంబాలకు పని కల్పించుటకు సహకరించగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు అండ్ సిఈఆర్ క్లబ్ సెక్రెటరీ బానయ్య, ఆర్. చంద్రమోళి వావిలాల ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిస్టాన్ మేనేజర్, కె.సంపత్ ఇంచార్జ్, కే సురేందర్ రెడ్డి సహవాక్, ఈ.రాజేష్ పాల్గొన్నారు.





## రికార్డుల పరిశీలన

**వేమనపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త**

మండలంలోని గొర్లపల్లి గ్రామపంచాయతీని శనివారం ఎంపీడీవో కుమార్ స్వామి సందర్శించి గ్రామపంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలోని పలు రికార్డులను పరిశీలించి ఇంటింటికి చెత్త సేకరణ చేసి తడి, పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని గ్రామంలో ఎక్కడ కూడా ప్లాస్టిక్ కవర్లు, ఇతర వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని, అలాగే వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున తగు చర్యలు తీసుకోవాలని, ఎంసిసి కోడ్ గురించి ఇంటిపన్నుల వసూలు వంద శాతం పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శి సాయి క్రిష్ణకు సూచించారు.



## నవరాత్రుల సందర్భంగా 10వేలు ఆర్థిక సాయం

**వేమనపల్లి, అక్టోబర్ 04, ప్రభాతవార్త**

వేమనపల్లి మండల కేంద్రములోని గంగపుత్ర వాడలో గంగాదేవి అమ్మవారి నవరాత్రుల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోళి వేణు మాధవ్ రావ్ అమ్మవారి పూజ కార్యనిర్వహణ వారికి రూ.10వేలు అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు మండల ప్రజలపై ఉండాలని ఆకాంకించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ కుబిడే మధూకర్, ఉప సర్పంచ్ గుమ్మల సత్యం, ఎల్లయ్య సంతోష్, తోకల వెంకటేష్, మల్లయ్య, వెంకటి, ఎల్లెల చిలకయ్య, లచ్చున్న, దేవనబోయిన గుండయ్య, తెలిగ మహేష్, గొండే శంకర్, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**బజార్‌హత్నూర్, అక్టోబర్ 04, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఇటీవల మరణించిన లక్కం నడిపి మల్లేష్ కుటుంబానికి శనివారం ఎంపీ గోడం నగేష్ పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట పిఏసిఎస్ చైర్మన్ మేకల వెంకన్న, మాజీ జెడ్పిటిసి కొత్త శంకర్, సూది నంది నర్సయ్య, వినాయక్ సుకుదేవ్ తదితరులు ఉన్నారు.

